క్లుప్తంగా

రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలకు పవన్



నెల్లికుదురు: రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలకు మండలంలోని మునిగలవీడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఇసంపల్లి పవన్ ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం స్వప్న శుక్రవారం తెలిపారు.

విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి



గూడూరు: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తీగలవేణి జెడ్పీహెచ్ఎస్‌లో క్రీడల్లో నైపుణ్యం గల విద్యార్థులకు శుక్రవారం తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఫారూఖ్ మేకల కృష్ణయ్య, రాణి, ధార్మా నాయక్, పురుషోత్తంగౌడ్, సాంబయ్య, సంపత్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

బయ్యారం: మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో నకిలీ మొక్కజొన్న విత్తనాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ మాట్లాడారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు భిక్షం, నరసింహ, నాగేశ్వరరావు, మురళీకృష్ణ, శ్రీధర్, రాకేశ్, మధు, చైతన్య పాల్గొన్నారు.

నారాయణ స్ఫూర్తితో ఉద్యమించాలి



నెల్లికుదురు/డోర్నకల్/కురవి/గార్ల: పేద ప్రజల కోసం నిత్యం పోరాటాలు చేసిన నున్న నారాయణ స్ఫూర్తితో ప్రజలు ఉద్యమించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సమ్మెట రాజమౌళి అన్నారు. జిల్లా కేంద్రంలోని నున్న నారాయణ కాలనీలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శుక్రవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, మధు, మంగమ్మ, శ్రీను, ఐలమ్మ, ధర్మయ్య, ప్రసాద్, రాము, వెంకటాచారి, పూర్ణాచారి పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పంపిణీ

కేసముద్రం: కేసముద్రం, ఇనుగుర్తి మండల కేంద్రాలతోపాటు, ఉప్పరపల్లి, పెనుగొండ, బేరువాడ, ధన్నసరి, కాట్రపల్లి, వెంకటగిరి, ఇంటికన్నె, రంగాపురం, కల్వల, గాంధీనగర్, కోమటిపల్లి గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు 2వేల పెరటికోళ్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐకేపీ ఏపీఎం రాజిర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించేందుకు మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రుణాలను ఇచ్చి, పెరటి కోళ్ల పెంపకానికి ప్రోత్సాహాన్ని కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ పిల్లి శ్రీనివాస్, చాగంటి శ్రీనివాస్, వత్సాల సాంబయ్య పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

కురవి: మండల కేంద్రంలోని శ్రీ వీరభద్రస్వామి ఆలయం ఎదుట శుక్రవారం యూ ట్యూబర్ గంగరబోయిన రఘు ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమెరికాలో ఉంటున్న ఎన్ఆర్ఐ శ్రీకాంత్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రఘు చేస్తున్న సేవలకు ఆకర్శితుడై అన్నదాన కార్యక్రమానికి సాయం అందించగా పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో చందాల సందీప్, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, సంతోష్, మహేందర్, వినయ్, కార్తీక్ పాల్గొన్నారు.

సన్మానం



మరిపెడ రూరల్: మరిపెడ మండలం బాల్యతండా గ్రామ పంచాయతీకి చెందిన జర్పుల సురేష్ జూనియర్ రీసెర్చ్ ఫెల్లోషిప్ అండ్ అసిస్టెంట్ ప్రొఫెసర్, పీహెచ్‌డీ క్వాలిఫైడ్ ఏయిర్ -165వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా సురేష్‌ను గ్రామస్తులు శుక్రవారం సన్మానించారు. గ్లోబల్ స్కూల్ విద్యాసంస్థల అధినేత జర్పుల కాలునాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ బానోతు హరినాయక్ పాల్గొన్నారు.

రోడ్డుకు కోత.. ప్రజలకు వెత

- రెండు గ్రామాలకు రాకపోకలు బంద్
- ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు
- మరమ్మతులు చేపట్టాలని వేడుకోలు



తెగిపోయిన రోడ్డు



చెరువులో నుంచి రాకపోకలు సాగిస్తున్న రైతులు

చిన్నగూడూరు: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని జయ్యారం రామసముద్రం చెరువు ఆయకట్టకు గండిపడి రోడ్డు తెగిపోయింది. కొట్టుకుపోయిన రోడ్డు వాగును తలపించే విధంగా మారింది. దీంతో మన్నెగూడెం, మంగోరిగూడెం గ్రామాల నుంచి మండల కేంద్రానికి రాకపోకలు బంద్ అయ్యాయి. పంట పొలాలకు వెళ్లే రైతులు, ప్రజలు, బడికి వెళ్లే పిల్లలు మోకాళ్ల లోతున్న చెరువు నీటిలో నుంచి రాకపోకలు సాగిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పని నిమిత్తం మండల కేంద్రానికి వెళ్లాలంటే కాలినడకన 10కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. త్వరితగతిన రోడ్డు మరమ్మతు పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని ఇరు గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

వ్యయ భారం..

రోడ్డు కొట్టుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తప్పట్లేదు. మండల కేంద్రానికి వెళ్లాలంటే కురవి మండలంలోని చంద్యాతండా, తట్టుపల్లి, నేరడ గ్రామాల మీదుగా 18కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుంది. సమయం వృథా అవడంతోపాటు వాహనాలను కిరాయికి తీసుకొని ప్రయాణించాలంటే వ్యయభారం అవుతుందని ప్రజలు వాపోతున్నారు. చేసేదేమీ లేక రైతులు, ప్రజలు, బడి పిల్లలు సైకిళ్లపై చెరువులో నుంచి రాకపోకలు సాగిస్తున్నారు.

మరమ్మతు చేపట్టాలి



మా గ్రామంతోపాటు మంగోరిగూడెం గ్రామానికి మండల కేంద్రానికి సంబంధాలు తెగిపోయాయి. సంఘటన జరిగి 48 రోజులు గడుస్తున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైనా రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలి.

\- బొమ్మకంటి వెంకట్ గౌడ్, మన్నెగూడెం

మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి



చేప పిల్లలను పంపిణీ చేస్తున్న అధికారులు

మరిపెడ రూరల్: ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహంతో మత్స్యకారులు ఆర్థికంగా వృద్ధి సాధించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి బి.వీరన్న అన్నారు. మండలంలోని పలు గ్రామాల మత్స్య సొసైటీలకు శుక్రవారం చేప పిల్లల పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 9మత్స్య సహకార సొసైటీలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేపపిల్లలను సరైన పద్ధతిలో పంపిణీ చేయడం లేదని, కేవలం ఒకే రకానికి చెందిన రవ్వ రకం చేప పిల్లలను మాత్రమే పంపిణీ చేస్తున్నారని పలుగ్రామాల మత్స్య సహకార సొసైటీల బాధ్యులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అసిస్టెంట్ అధికారి శ్రీనివాస్, పెండ్లి శ్రీనివాస్‌రెడ్డి, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రమేశ్, పిట్టల ధనుంజయ, భయ్య ఉపేందర్, కౌన్సిలర్ భయ్య భిక్షం పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారా కమిటీలు నియమించాలి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

తొర్రూరు రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం నియమిస్తున్న ఇందిరమ్మ కమిటీలను గ్రామసభల ద్వారా నియమించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో కలెక్టర్‌కు వినతిపత్రాన్ని శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, రామిని శ్రీనివాస్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ కమిటీలను గ్రామసభల్లో నిర్వహించాలని జీఓలను సైతం ఇచ్చినప్పటికీ, ఇలాంటి నిబంధనలను అతిక్రమించి గ్రామాలు, పట్టణాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, నాయకులు నలమాల ప్రమోద్‌గౌడ్, కుర్ర శ్రీనివాస్‌గౌడ్, అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, అంకూస్, జనార్దన్‌రాజు, వెంకట్‌రెడ్డి, రాయిశెట్టి వెంకన్న, భూపతి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి



మహబూబాబాద్ అర్బన్: వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

మహబూబాబాద్ అర్బన్: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో ఈనెల 21న మేఘగర్జన సభను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోతు దేవేందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు అరవింద్, నవీన్, భరత్, రామారావు, ఝాన్సీ, ప్రవళిక, సుజాత, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

కురవి: పీడీఎస్‌యూ 50 వసంతాల మేఘ గర్జన పోరాట స్ఫూర్తి మహాసభల వాల్ పోస్టర్లను పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ నాయకుడు బానోత్ దేవేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం కురవిలోని హైస్కూల్ మైదానంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో శిల్ప, అంజలి, కావేరి, ప్రవీణ్, లోకేష్, ప్రకాశ్, దేవి, విజయ, భాస్కర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా చూడాలి

నెహ్రూసెంటర్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని సీపీఎం జిల్లా నాయకుడు కుమ్మరికుంట్ల నాగన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఏరియా శాఖ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సురేష్, రాజేష్, యాకాంబ్రం, నాగేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

రెండు బైక్‌లు ఢీ.. ఇద్దరికి గాయాలు

కేసముద్రం: రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన గుండ్ల శ్రీనివాస్ తన బైక్‌పై కేసముద్రంవిలేజ్ వైపునకు వెళ్తుండగా, కోరుకొండపల్లి గ్రామానికి చెందిన నర్సింగోజు శంకర్ తన బైక్‌పై కేసముద్రం స్టేషన్ వైపునకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో పోలీస్‌స్టేషన్ సమీపంలో ప్రమాదవశాత్తు రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ఇద్దరికి తలకు, కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. వారిని 108లో మానుకోట జిల్లా ఆస్పత్రికి తరలించారు.

మరమ్మతులను సత్వరమే చేపట్టాలి



మాట్లాడుతున్న ఈఈ కృష్ణారెడ్డి

నర్సింహులపేట: గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా పైపుల మరమ్మతులను సత్వరమే చేపట్టాలని మిషన్ భగీరథ(ఆర్‌డబ్ల్యూస్)ఈఈ కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ మంచినీటి సహాయకులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో శుక్రవారం పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో వాటర్ ట్యాంక్‌లను 15రోజులకు ఒకసారి శుభ్రం చేయాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రతి ఇంటికి నీళ్లు వచ్చేలా చర్య తీసుకోవాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మాధవి, ఎంపీఓ కిన్నెర యాకయ్య, డీఈ శ్రీనివాసరావు, ఏఈ రాకేశ్, మెకానిక్ ఎర్ర నర్సయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రణాళికతో బోధించాలి



మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీదేవి

దంతాలపల్లి: విద్యార్థులకు అర్థమయ్యేవిధంగా ప్రణాళికతో బోధన చేయాలని మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి అన్నారు. మండలంలోని పెద్దముప్పారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆమె సందర్శించారు. ఈసందర్భంగా ఆమె పాఠశాలలోని తరగతి గదులు తిరుగుతూ, విద్యార్థుల స్థితి గతులు తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల నిర్వహించిన ఎస్ఏ పరీక్షలో వచ్చిన ఫలితాలను, విద్యార్థుల నడవడిక తీరును పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ధరావత్ కిషన్‌నాయక్, ఉపాధ్యాయులు యాకూబ్‌పాషా, ఆంజనేయులు, మల్లికార్జున్, నాగేశ్, రమేశ్, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులు ఐక్యంగా పోరాడాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్

కేసముద్రం: దేశాభివృద్ధికి మతోన్మాదం గొడ్డలిపెట్టుగా మారిందని, అలాంటి మతోన్మాద భావాజాలంపై కమ్యూనిస్టులు ఐక్యపోరాటాలు జరపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్‌లో జరిగిన సీపీఎం మండల 6వ మహాసభలో ఆయన మాట్లాడారు. మూడోసారి గద్దె నెక్కిన మోదీ సర్కార్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో ఘోరంగా విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలును వేగవంతం చేయాలన్నారు. చాగంటి కిషన్, గొడిశాల వెంకన్న, సావిత్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు గునిగంటి రాజన్న, సూర్నపు సోమయ్య, ఆకుల రాజు, అలువాల వీరయ్య, మార్తినేని పాపారావు, బొబ్బాల యాకుబ్ రెడ్డి పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ వీరభద్రం

గార్ల: శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఎంఈఓ ఎం.వీరభద్రం అన్నారు. శుక్రవారం మండలంలోని మర్రిగూడెం వేంకటేశ్వరస్వామి మిని స్టేడియంలో జాంకీరాజు 32వ వార్షికోత్సవంను పురస్కరించుకొని ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు తమ టీం ఎంట్రీల నమోదుకు 90109 43242, 90141 18193 నంబర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో క్రీడల నిర్వాహకుడు రిటైర్డ్ ఐఆర్‌టీఎస్ అధికారి భూక్యా కస్నానాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, నాగేశ్వరరావు, రాము, లాలునాయక్, హరి, మల్లిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



నెల్లికుదురు: మాట్లాడుతున్న సత్యపాల్‌రెడ్డి

నెల్లికుదురు: ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌పై మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని, అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల యాదవరెడ్డి, మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్‌లపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాయిని సత్యపాల్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీనాయక్, ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పట్నంశెట్టి నాగరాజు, జెల్ల వెంకటేష్, రాజేష్, వెంకట్‌రెడ్డి, యాకసాయిలు, ప్రశాంత్, వంశీ, ఉప్పలయ్య, మానేందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను దూషిస్తే ఊరుకోం..

దొరలపోకడతో గిరిజన ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌ను అవమానకర ఏక పదజాలంతో దూషిస్తే గిరిజనుల సత్తా ఏంటో చూపిస్తామని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా నాయకుడు దేవేందర్ నాయక్, శంకర్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల యాదవరెడ్డిని హెచ్చరించారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.

అంతరాయం లేకుండా తాగునీరు అందించాలి



మాట్లాడుతున్న డీఈ స్వామిదాసు

తొర్రూరు రూరల్: ఇంటింటికి అందిస్తున్న తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా అందించాలని మిషన్ భగీరథశాఖ డీఈ స్వామిదాసు కోరారు. శుక్రవారం మండలంలోని వెలికట్ట గ్రామ శివారులోని భగీరథ ఆఫీస్‌లో తొర్రూరు, పెద్దవంగర మండలాలకు చెందిన తాగునీటి సరఫరా సహాయకులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డీఈ మాట్లాడుతూ.. ప్రతి రోజు సహాయకులు అప్రమత్తంగా ఉంటూ పట్టణంతోపాటు రూరల్ ప్రాంతంలోని అన్ని గ్రామాల్లోని ప్రతి ఇంటికి తాగునీరు అందించేవిధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఏఈలు వెంకటేశ్వర్‌రెడ్డి, యాకుబ్‌పాషా, సోమన్న, భాగ్యలక్ష్మి, సహాయకులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం

మహబూబాబాద్ రూరల్: శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో మండలంలోని దామ్యతండా గ్రామంలో శుక్రవారం ఉచిత కంటి పరీక్షల వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో రొయ్యూరు సురేష్, లింగ్యానాయక్, ధారావత్ బాలునాయక్, వైద్యులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సమస్యల పరిష్కారానికి కృషి

నెల్లికుదురు: ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కృషి ఎంతో ఉందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు, ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల బాధ్యులు చైతన్య, రంజిత్, జనార్ధన్, రాజయ్య, రవిందర్ తదితరులు పాల్గొన్నారు. కులు

జీపీ పంప్ ఆపరేటర్ మృతి

గూడూరు: గూడూరు గ్రామ పంచాయతీలో పంప్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఎండి. మీరాసాబ్ (48) శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెల్సుకున్న మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్ స్వేత, ఎంపీడీఓ వీరస్వామి, ఎంపీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి బీమా నాయక్ సిబ్బంది మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. దహన సంస్కారాల నిమిత్తం బాధిత కుటుంబానికి రూ.10వేలు అందించారు.

నేడు భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

తొర్రూరు: మండలంలోని బొడ్లాడ గ్రామంలోని పంప్‌హౌజ్ పరిధిలోని ప్రధాన పైప్‌లైన్ మరమ్మతు కారణంగా నేడు తొర్రూరు, పెద్దవంగర, దంతాలపల్లి, రాయపర్తి, నెల్లికుదురు మండలాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని మిషన్ భగీరథ ఎస్ఈ సురేందర్ శుక్రవారం తెలిపారు.

రుణం వెంటనే చెల్లించాలి

గార్ల: శ్రీనిధి రుణం తీసుకొని అప్పు చెల్లించని బకాయిదారులు వెంటనే చెల్లించాలని శ్రీనిధి రీజనల్ మేనేజర్ మధుసూదన్ సూచించారు. ఈమేరకు శుక్రవారం గార్ల సమీపంలోని జీవంజీపల్లి గ్రామంలో ఆయన శ్రీనిధి బకాయిదారుల ఇళ్లకు వెళ్లి నోటీసులు జారీచేశారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

గూడూరు: మండలంలోని ఏపూరు గ్రామస్తులకు శుక్రవారం డాక్టర్ రొయ్యూరి సురేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షేపార్డ్ , బేరా సొసైటీ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్ల ప్యాకెట్లను గ్రామస్తులకు అందించారు. కార్యక్రమంలో సీఐ బానోతు కాశీరాంనాయక్, ఎన్జీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్, బానోతు చందా, వాంకుడోతు చందూలాల్ పాల్గొన్నారు.

పెండింగ్ డీఏ విడుదల చేయాలి

దంతాలపల్లి: పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల డీఏల బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కొండ యాకయ్య అన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో శక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొమ్మనబోయిన వంశీకృష్ణ, ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు పార్వతిరాథోడ్, కోశాధికారి చిరంజీవి, కార్యదర్శులు రామారావు, రమేశ్ పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు



దంతాలపల్లి: రైతులు తమ పశువులు, గేదెలకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తు చర్య తీసుకోవాలని పశువైద్యుడు వినోద్ తెలిపాడు. మండలంలోని పెద్దముప్పారం, రామానుజపురం , గ్రామాలలో గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో సిబ్బంది మధు, రైతులు పాల్గొన్నారు.

నివాళి

గార్ల: తెలంగాణ పోరాట స్ఫూర్తి ప్రధాత కొమురం భీం 84వ వర్ధంతిని పురస్కరించుకొని గార్లలోని ఆయన విగ్రహానికి ఆదివాసీ నాయకుడు ఎంతఓ మంకిడి వీరభద్రం శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రామచంద్రు, వీరస్వామి, వెంకన్న, శివ, రాముదొర పాల్గొన్నారు.

గీత కార్మికుల హక్కుల కోసం పోరాడాలి

పెద్దవంగర: గీత కార్మికుల హక్కుల కోసం పోరాటాలు అవసరమని కేజీకేఎస్ మండల అధ్యక్షుడు అనపురం రవి, ప్రధాన కార్యదర్శి కొయ్యడ యాకన్న అన్నారు. కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన సంఘ 67వ వార్షికోత్సవ సభకు మండల కేంద్రం నుంచి గీతకార్మికులు తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయకులు అయోధ్య, సంపత్, ప్రభాకర్, సోమయ్య, రాజు పాల్గొన్నారు.

బండా ప్రకాశ్ జన్మదిన వేడుకలు

మరిపెడ: మరిపెడ మండల కేంద్రంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ జన్మదిన వేడుకలు మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రమేశ్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు భయ్య ఉపేందర్, జిల్లా కార్యదర్శి పిట్టల ధనుంజయ, కౌన్సిలర్ భయ్య బిక్షం, సంఘం సభ్యులు కొప్పెర శ్రీను, జెట్టి మల్లయ్య, బోయిన వెంకన్న, దుస్సా జీవు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎనర్జీ డ్రింక్స్ పంపిణీ

బయ్యారం: మండలంలోని గంధంపల్లి-కొత్తపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎన్‌జీఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఎనర్జీ డ్రింక్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, సొసైటీ డైరెక్టర్ భాస్కర్‌రావు, నాయకులు రాంమూర్తి, రాంబాబు, సురేష్ పాల్గొన్నారు.

మృతికి సంతాపం

డోర్నకల్: మండలంలోని బూరుగుపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు కాటిని రామకోటయ్య(74) శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి బిక్షంరెడ్డి, బాలునాయక్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్‌రావు, బాబు, కత్తెరసాల విద్యాసాగర్ తదితరులు రామకోటయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దర్గాలో మొక్కుల చెల్లింపు



మహబూబాబాద్ రూరల్: హజ్రత్ మహబూబ్ సుభాని దర్గా 11వ ఉర్సు సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు బేతోలు గ్రామంలో కందిల్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో శుక్రవారం మహబూబ్ సుభాని దర్గా వద్ద మొక్కుల చెల్లించి అల్లా తమను అనుగ్రహించాలని వేడుకున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నుంచి చాదర్, సందల్, ఖందిల్, జెండాలను డీజేతో ఊరేగింపుగా తీసుకెళ్లి మహబూబ్ సుభాని దర్గా ఉర్సుగుట్టపై సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ఖందిల్ కమిటీ సభ్యులు యూసుఫ్, మస్తాన్, మొయినోద్దీన్ పాల్గొన్నారు.